# నిద్రపో బొజ్జమ్మ నిదురపోవమ్మా

నిద్రపో బొజ్జమ్మ
నిదురపోవమ్మా
నిద్రాకు నూరేండ్లు
నీకు వెయ్యేణ్లు
పాలిచ్చె తల్లికి
బ్రహ్మ వెయ్యేండ్లు
నినుగన్న తల్లికి
నిండు నూరేండ్లు
జో జో జో జో

రుద్రాక్ష పూవుల్లు పూసేటివేళా
రుద్రుడు మా దొడ్లో జొచ్చేటివేళా
బీరాయిపూవుల్లు పూసేటివేళా
భీముడు మా దొడ్లో జొచ్చేటివేళా

కట్లాయి పూవుల్లు పూసేటివేళా

కాముడు మా దొడ్లో జొచ్చేటివేళా

గుమ్మడీపూవుల్లు పూసేటివేళా

బుద్ధుడూ మా దొడ్లో జొచ్చేటివేళా

జో జో జో జో